క్లుప్తంగా

వ్యక్తిగత పరిశుభ్రతతో చక్కటి ఆరోగ్యం



ధర్మవరప్పాడు తండా(జగ్గయ్యపేట): విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని బూచవరం ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పేరుతో విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందిస్తోందన్నారు. సీజనల్ వ్యాధుల బారినపడకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వైద్యాధికారి, సిబ్బంది మధ్యాహ్నభోజనం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లేగదూడల ప్రదర్శన



గుమ్మడిదూర్రు(పెనుగంచిప్రోలు): పశుగణాభివృద్ధి సంస్థ, గన్నవరం వారి ఆధ్వర్యంలో శుక్రవారం గుమ్మడిదూర్రులో నిర్వహించిన లేగదూడల ప్రదర్శన పోటీలను సర్పంచ్ నక్కా కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏడీ వెంకట్రావు మాట్లాడుతూ పశు పోషణద్వారా అధిక ఆదాయం పొందవచ్చన్నారు. లేగదూడలను యజమానులు ప్రత్యేకంగా అలంకరించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 40 లేగ దూడలు పోటీలో పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన దూడల యజమానులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి ప్రభు, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీపై పుల్లశనగ విత్తనాలు పంపిణీ

పుల్లశనగ విత్తనాలు పెద్దాపురం(వీరులపాడు): రైతు సంక్షేమానికి అవసరమైన అన్నిచర్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటోందని ఎంపీపీ కోటేరు లక్ష్మీ పేర్కొన్నారు. మండలంలోని పెద్దాపురం రైతు భరోసా కేంద్రం వద్ద రైతుకు శుక్రవారం పుల్లశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.1620 విలువ చేసే 20 కేజీల బస్తా రైతులకు రాయితీపై రూ.973లకే అందిస్తున్నట్లు వివరించారు. అవసరమైన రైతులు ఆయా గ్రామాలలోని ఆర్‌బీకేలలో విత్తనాలు పొందాలని సూచించారు. సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ బవిరిశెట్టి లక్ష్మి, సొసైటీ చైర్మన్ ఆవుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

నందిగామ టౌన్: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సపొందుతున్న ఓ మహిళ మృతి చెందిన ఘటన పట్టణంలోని ఓ ఆస్పత్రిలో శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన మహిళ షేక్ జాన్‌బీ మహిళ డెంగీ లక్షణాలతో బాధపడుతూ నందిగామలోని ఓ ఆస్పత్రిలో చేరింది. రెండురోజులుగా చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం మృతి చెందింది. ఆస్పత్రిలో చేరిన నాటి నుంచి ప్రధాన వైద్యులు చికిత్స అందించకుండా కింది స్థాయి సిబ్బందితో వైద్యం చేయించారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. వైద్యం వికటించినందునే జాన్‌బీ మృతి చెందినట్లు ఆమె బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జువాలజీ లెక్చరర్‌పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

తిరువూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ లెక్చరర్ పోస్టును అతిథి అధ్యాపకుడితో భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.సుశీలరావు తెలిపారు. ఎంఎస్సీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 9న నేరుగా కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

ఉపాధ్యాయుడికి పురస్కారం



తిరువూరు: ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేవీఆర్ అండ్ జాజిలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్టు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తిరువూరు మండలం మునుకుళ్లకు చెందిన జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.గోపాల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేశారు. విజయవాడలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఈ పురస్కారాన్ని గోపాల్‌కు అందజేశారు.

సంక్షేమ పథకాల ప్రదాత సీఎం జగన్

ప్రభుత్వ విప్ ఉదయభాను



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న విప్ ఉదయభాను

పెనుగంచిప్రోలు: రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు సచివాలయం-2 పరిధిలో శుక్రవారం ఆయన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడతో పాటు వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. డ్వాక్రా మహిళలకు విడతల వారీగా సున్నా వడ్డీ, రుణమాఫీ అమలు చేస్తున్నారని, వైఎస్సార్ చేయూత ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు ఏడాదికి రూ.18,750లు వారి ఖాతాల్లో జమచేస్తున్నారన్నారు. కాపు నేస్తం ద్వారా రూ.15వేలు, ఈబీసీ నేస్తం ద్వారా అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు రూ.15 వేలు ఆర్థికసాయం అందిస్తున్న ఘనత కూడా జగనన్నకే దక్కుతుందన్నారు. గ్రామంలోని మూడు సచివాలయాల పరిధిలో రూ.60 లక్షలతో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఆలయ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాల, కమ్యూనిటీ హాల్ కావాలని సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్ కోరగా ఉదయభాను సానుకూలంగా స్పందించారు. తొలుత శ్రీతిరుపతమ్మవారి ఆలయం వద్ద అంబేడ్కర్, బాబూ జగజ్జీవనరామ్, జ్యోతిరావ్‌పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, వైస్ ఎంపీపీలు గుంటుపల్లి వాసు, కనగాల శ్రీనివాసరావు, తహశీల్దార్ లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో ఎస్వీ ప్రసాద్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు కాకాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వైద్యశాలలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్ : జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో రూ.35 లక్షలతో అంతర్గత రోడ్లు, ఇన్ అండ్ ఔటు గేట్లు, డైనింగ్ హాల్ నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను శుక్రవార శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ 3.5కోట్లతో హాస్పిటల్ పునర్నిర్మాణం చేయడంతోపాటు పడకల సంఖ్యను 30 నుంచి 50కి పెంచినట్లు చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ముగ్గురు డాక్టర్లు మాత్రమే ఉండగా, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక అదనంగా మరో 8మంది డాక్టర్లను నియమించినట్లు వివరించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, నూకల సాంబ, పందుల రోశయ్య, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కఠారి హరిబాబు, తుమ్మల నాగమణి, నాయకులు తన్నీరు నాగేంద్ర, డాక్టర్లు పవన్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి రూ.1.50కోట్లు మంజూరు

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట నియోజకవర్గంలో నూతన ఆలయాల నిర్మాణం, ఆలయ అభివృద్ధి పనులకు టీటీడీ శ్రీవాణి సేవా ట్రస్ట్ ద్వారా రూ.1.50కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కార్యాలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నియోజకవర్గంలోని అనుమంచిపల్లిలోని గంగమ్మ తల్లి ఆలయం, గంద్రాయిలోని శ్రీపెద్దమ్మతల్లి దేవాలయం, అనిగండ్లపాడు, పెనుగంచిప్రోలు, శివాపురం, శనగపాడు, మాచినేనిపాలెంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయాలు, సుబ్బాయిగూడెంలోని శ్రీగంటలమ్మ, చిట్యాలలోని వీరాంజనేయస్వామి, ఆలూరుపాడులోని అభయాంజనేయస్వామి, గుమ్మడిదూరులోని భక్తాంజనేయస్వామి ఆలయాలు, రామచంద్రాపురంలోని కోదండరామాలయం, దాములూరులోని అంకమ్మ, గుండబోయినపాలెం నూకానమ్మ, అంకమ్మ తల్లి, నవాబుపేటలోని పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయాలకు నిధులు మంజూరైనట్లు వివరించారు. ఇప్పటికే మంజూరైన రూ.1.10కోట్ల నిధులతో నియోజకవర్గంలోని 11ఆలయాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను విశేషంగా కృషిచేస్తున్నట్లు ఆ ప్రకటనలో వివరించారు.

సీఎం జగన్ చెప్పారంటే చేస్తారంతే

నందిగామ ఎమ్మెల్యే



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న నందిగామ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు(నందిగామ టౌన్): రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట చెప్పారంటే ఖచ్చితంగా ఆ మాట నిలబెట్టుకుంటారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలం కోనాయపాలెంలో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని గుర్తుచేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే విస్మరించకుండా ప్రతి ఒక్క హామీని అమలుచేసి సీఎం జగన్ చెప్పారంటే చేస్తారంతే అనేలా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. నామినేటెడ్ పదవులలో 50శాతం రిజర్వేషన్‌లు కల్పించి మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గినేని సురేష్, వైఎస్ఎస్ ప్రసాద్, పలువురు నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

పెనుగంచిప్రోలు: నీతిఆయోగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంపై గరికపాడు కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు, ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధులు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్, రబీకి మధ్యలో నవధాన్యాలను భూమిలో చల్లుకుని మార్చి నుంచి మే నెల వరకు పెంచి సాగుకు ముందు భూమిలో కలియదున్నితే భూమికి కావాల్సిన పోషకాలు అందుతాయన్నారు. మనం వేసే పంటకు అవసరమైన పోషకాలు కూడా లభ్యమై పంటలు బాగా పెరిగి మంచి ఉత్పత్తులు వస్తాయన్నారు. పకృతి వ్యవసాయ విధానంలో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, అరటి పండ్లు, వంట సరుకులను స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పకృతి వ్యవసాయ విధానంలో పండించే పంటలకు మార్కెట్‌లోనూ మంచి డిమాండ్ లభిస్తోందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, వ్యవసాయ శాఖ ఏడీఏ భాను, ఏఓ కె రామసుబ్బారెడ్డి, ప్రకృతి వ్యవసాయం ఎస్‌డీఏ వన్నూరప్ప పాల్గొన్నారు.

పేదల చెంతకు కార్పొరేట్ వైద్యం



ఐతవరంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



చెన్నారావుపాలెంలో మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న జగన్‌మోహనరావు

నందిగామ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: లక్షలాది రూపాయల విలువైన కార్పొరేట్ వైద్యాన్ని సైతం ఉచితంగా పేదల చెంతకు చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కొనియాడారు. మండలంలోని ఐతవరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందన్నారు. అందని ద్రాక్షలా ఉన్న వైద్యాన్ని ప్రజల చెంతకు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డియేనని వివరించారు.

చందర్లపాడులో..

చందర్లపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే జగన్‌మోహనరావు సందర్శించారు. వైద్యనిపుణులతో మాట్లాడి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి రూ.1500 విలువ గల వైద్యపరీక్షలను ఉచితంగానే ప్రజలకు చేసి ఆయా రిపోర్టుల ఆధారంగా వైద్యశిబిరాల్లో మరిన్ని వైద్యపరీక్షలు చేయించడంతోపాటు మందులను సైతం అందజేస్తున్నారని వివరించారు. ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మాజీమంత్రి వసంత నాగేశ్వరరావు, సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి, వైస్ ఎంపీపీ అన్నం పిచ్చయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, చందర్లపాడు జడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, ఎంపీపీ వేల్పుల ఏశమ్మ, మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు శాఖమూరు వెంకటకుమారి, సర్పంచ్ కస్తాల పున్నమ్మ, నాయకులు వైఎస్ఎస్ ప్రసాద్, వెలగపూడి వెంకటేశ్వరరావు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

చెన్నారావుపాలెం(వీరులపాడు): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తోందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. మండలంలోని చెన్నారావుపాలెంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి వేలకు వేలు ఫీజులు చెల్లించే పనిలేకుండా మన గ్రామంలో ఇంటి వద్దనే నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తుండటం గొప్ప పరిణామమన్నారు. ప్రభుత్వాస్పత్రులను సైతం ఆధునీకరించి కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయికి తీసుకువచ్చారన్నారు. వైద్య సేవలే కాకుండా పలు రకాల పరీక్షలు కూడా ఉచితంగా చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, వైద్యాధికారి గౌతమ్, సర్పంచ్ పత్తిపాటిమల్లికార్జునరావు, పలువురు నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వైద్యారోగ్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



కె.పొన్నవరంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు నాగమణి

పెనుగంచిప్రోలు మండలంలో..

కె.పొన్నవరం(పెనుగంచిప్రోలు): రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఆరోగ్య రక్ష అని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి కొనియాడారు. స్థానిక గ్రామ పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఐసీడీఎస్, ఆరోగ్యశ్రీ, వైద్యఆరోగ్య శాఖల స్టాల్స్‌ను సందర్శించారు. వైద్యశిబిరానికి హాజరైన వారికి మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ మార్కపూడి గాంధీ మాట్లాడుతూ వైద్యశిబిరాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని వివరించారు. సర్పంచ్ కూచి నర్సయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, మాదల ఉగ్రనరసింహారావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

ధర్మవరప్పాడు తండా(జగ్గయ్యపేట): ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని బూచవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలోని ధర్మవరప్పాడు ఎంపీపీ పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు స్థానికంగానే అవసరమైన వైద్య సేవలను అందిస్తోందన్నారు. గ్రామాల్లోనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సర్పంచ్ మణి, ఈవోపీఆర్‌డీ సాంబశివరావు, ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీభార్గవి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసగౌడ్, మాజీ ఎంపీటీసీ రవీంద్రనాయక్, నాయకులు శ్రీరాములు నాయక్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



రోగులకు మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మణి, వైద్యాధికారులు

వేములపల్లిలో..

కంచికచర్ల : మూరుమూల గ్రామాల్లో సైతం నివసించే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. మండలంలోని వేములపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రజారోగ్యం విషయంలో రాష్ట్రప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా ఇస్తుండటం శుభపరిణామన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. సర్పంచి ఉయ్యూరు హనుమాయమ్మ, ఎంపీటీసీ సభ్యులు వల్లపు శ్రీనివాస్, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, ఎంపీడీవో కె.బాలశంకరరావు, తహశీల్దార్ పి.శంకరబాబు, జెస్సీ లివింగ్ ఫెయిత్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట అర్బన్: మహిళలు స్వయం సహాయక గ్రూపుల ద్వారా తీసుకుంటున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సూచించారు. స్థానిక మున్సిపల్ ఐకేపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఐక్యత మహిళా మ్యాక్స్ లిమిటెడ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాజన సభలో మున్సిపల్ చైర్మన్ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డ్వాక్రా మహిళల అభ్యున్నతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తున్నట్లు చెప్పారు. పావలా వడ్డీకే రుణాలు, వడ్డీ రుణమాఫీతోపాటు డ్వాక్రా గ్రూపులకు లక్షలాది రూపాయలను రుణాలుగా అందిస్తూ వారి అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా ఫిరోజ్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, వైఎస్సార్ సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, మెప్మా సీఎంఎం శ్రీధర్, సీవో వెంకట్, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్ మునిహేరా, ఐక్యత ఎస్ఎల్ఎఫ్ సభ్యులు, సమైఖ్య ఓబీలు, ఆర్పీలు పాల్గొన్నారు.

రూ.63లక్షలతో సీసీ రోడ్డు పనులు



సీసీరోడ్డు నిర్మాణ పనులపై స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీపీ మలకబషీర్

పెండ్యాల(కంచికచర్ల): గ్రామాల్లో అంతర్గత రోడ్లన్నీ సీసీరోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని ఎంపీపీ షేక్ మలక్ బషీర్ తెలిపారు. మండలంలోని పెండ్యాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ సహకారంతో మండల పరిషత్ నుంచి మొత్తం రూ.63లక్షలు మంజూరు చేయించి రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. పెండ్యాల బీసీ కాలనీలో దశాబ్దాలుగా రోడ్లు అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లోని అంతర్గత రోడ్లన్నీ సీసీ రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు.అంతర్గత గ్రావెల్ రోడ్లపై నిత్యం మురుగునీరు నిలబడి ఉంటుందని, సిమెంట్‌రోడ్డు వేయాలని కాలనీవాసుల వినతి మేరకు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు షేక్ బడేహజరత్, ఏఎంసీ డైరెక్టర్ చాన్‌బు హుదూర్, నాయకులు పీర్‌సామియా, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న విప్ ఉదయభాను



అమ్మవారి ఆలయంలో ఉదయభాను, నాయకులు

పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మవారిని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. టీటీడీ పాలకవర్గ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా అమ్మవారి ఆలయానికి వచ్చిన ఉదయభానుకు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ఏఈవో తిరుమలేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు కనకపూడి భాస్కరావు, మాజీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, ఆలయ ఈఈ వైకుంఠరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పేదల సొమ్ము దోచిన చంద్రబాబును శిక్షించాలి

మైలవరం: స్కిల్ స్కామ్‌లో పేదల సొమ్మును దోచుకుని దొరికిపోయిన మాజీ సీఎం చంద్రబాబు నాయుడును కఠినంగా శిక్షించాలని ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మైలవరంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్కిల్ స్కామ్ నిందితుడు చంద్రబాబును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టుల గజదొంగ దేవినేని ఉమామహేశ్వరరావుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జొన్నలగడ్డ గంగాధరరావు ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, షేక్ రహీం పాల్గొన్నారు.

జగనన్న కాలనీలకు మౌలిక వసతులు



విద్యుత్ మోటార్ మరమ్మతులను పర్యవేక్షిస్తున్న సర్పంచి రవికుమార్

కంచికచర్ల : జగనన్న కాలనీ లే అవుట్‌లలో అన్నిరకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని సర్పంచి బొక్కా రవికుమార్ తెలిపారు. మండలంలోని గండేపల్లి జగనన్న లేఅవుట్‌కాలనీలో పనిచేయని విద్యుత్ మోటార్‌కు శుక్రవారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి రవి కుమార్ మాట్లాడుతూ జగనన్న కాలనీ లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నీరు, విద్యుత్ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.రోడ్లను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 15వ ఆర్థికసంఘం నిధులతో విద్యుత్ మోటార్‌కు మరమ్మతులు చేయించినట్లు వివరించారు. లబ్ధిదారులంతా సకాలంలో ఇళ్ల ని ర్మాణపనులు పూర్తిచేసుకుంటే, గృహనిర్మాణశాఖ వెంటనే బిల్లులు చెల్లిస్తుందని, త్వరితగతిన పనులు పూర్తిచేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జిల్లేపల్లి రత్నాకర్, సిబ్బంది పాల్గొన్నారు.